# వ్యాయమాన్ని నిత్య జీవిన చర్యలో ఒక భాగం చేయాలి






# ఆదిలాబాద్

## మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్



సోమవారం 8 జూన్ 2026 పేజీలు : 16


మాజీ కార్మికుల ఆకరందన.. కనీస పెన్షన్ కోసం పోరాటం

# సింగరేణి పెన్షన్..

## ప్రభుత్వ ఆసరా పెన్షన్ కంటే

# అధ్వానం








"ఎట్లా బతకేది..?"
– పెన్షనర్ల ఆవేదన

- రూ.300 నుంది రూ.500 వరకు పెన్షన్‌తో దుర్భర జీవితం
- 84,808 మంది పెన్షనర్లలో 33,559 మందికి రూ.2 వేలలోపే భృతి
- ప్రభుత్వ ఆసరా రూ.2,016.. బొగ్గు పెన్షన్ రూ.1,000 మాత్రమే
- ఆసరా కూడా దక్కక మాజీ కార్మిక కుటుంబాల ఆవేదన

| గణాంకాలు చెబుతున్న దారుణ వాస్తవం | |
|---|---|
| మొత్తం పెన్షనర్లు | 84,808 |
| రూ.1,000 లోపు | 19,128 మంది |
| రూ.1,001 – రూ.2,000 | 14,431 మంది |
| రూ.2,000 లోపు మొత్తం | 33,559 మంది |
| రూ.3,000 లోపు మొత్తం | 41,600 కి పైగా |

ప్రభుత్వ ఆసరా పెన్షన్
రూ.2,016
↓
సింగరేణి (బొగ్గు) పెన్షన్
రూ.1,000
↓
రూ.1,016 తక్కువ

సింగరేణి సంస్థలో సుదీర్ఘ కాలం పనిచేసి తమ చమటను ధార పోసి సంస్థ అన్ని రకాల అబివృద్ధికి పాటుపడి నేడు వృద్ధాప్యంలో చాలీ చాలని పెన్షన్ తో దుర్భర జీవిత పోరాటం చేస్తున్న బొగ్గు పెన్షన్

నార్మల్ డెలివరీలకు

# గుడ్ బై!సీ

## -సెక్షన్లకు రెడ్ కార్పెట్!



మాతృత్వం ఓపవిత్రమైన జీవన ఘట్టం.అదే ప్రసవాన్ని కొందరు ప్రైవేట్ ఆసుపత్రులు భారీ వ్యాపారంగా మార్చుతున్నాయనే విమర్శలు మంచిర్యాల జిల్లాలో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. సాధారణ ప్రసవం ద్వారా ఆరోగ్యంగా బిడ్డకు జన్మనివ్వగల పరిస్థితి ఉన్నప్పటికీ,సీ-సెక్షన్‌ల వైపు గర్భిణులను మళ్లిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

అసాంఘిక కార్యకలాపాలకు

# దూరంగా ఉండాలి

- ఇచ్చోడ ఎస్‌హెచ్‌ఓ కె. నరేష్ కుమార్ 47 వాహనాల తనిఖీ
- ఎల్లమ్మగూడలో కమ్యూనిటీ కాంటాక్ట్ (కార్డన్ అండ్ సెర్చ్) నిర్వహణ
- రూ.10 వేల విలువ గల కలప స్వాధీనం, ఒకరిపై కేసు నమోదు
- గంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అవగా హన



# తెలంగాణలో ప్రముఖ దేవాలయాలకు ప్రత్యేక ఆధ్యాత్మిక టీవీ ఛానళ్లు అవసరం

## భక్తి, సంస్కృతి, ఆధ్యాత్మిక వారసత్వ పరిరక్షణకు ప్రభుత్వ చొరవ కోరుతున్న విశ్లేషకులు




**మంచిర్యాల, 7, జూన్ (ప్రజాజ్యోతి):**తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాల మహిమ, ఆధ్యాత్మిక సంప్రదాయాలు, నిత్య పూజా కార్యక్రమాలు ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తులకు మరింత చేరువయ్యేలా ప్రత్యేక ఆధ్యాత్మిక టీవీ ఛానళ్లు ఏర్పాటు చేయాలని విశ్లేషకులు కోరుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహిస్తున్న శ్రీ వెంకటేశ్వర భక్తి ఛానల్ తరహాలో తెలంగాణలోని ప్రధాన దేవాలయాలకు ప్రత్యేక ఛానళ్లు లేదా సమగ్ర తెలంగాణ దేవాలయ భక్తి ఛానల్‌ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు. భారతదేశం ఆధ్యాత్మికతకు నిలయంగా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన నేపథ్యంలో, తెలంగాణలోని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం, ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం, యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం, భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానాలు కోట్లాది మంది భక్తుల విశ్వాసాలకు కేంద్రాలుగా నిలిచాయని పేర్కొంటున్నారు. ప్రతి సంవత్సరం లక్షలాది మంది భక్తులు ఈ పుణ్యక్షేత్రాలను సందర్శిస్తున్నప్పటికీ, వాటి చరిత్ర, సంప్రదాయాలు, నిత్యారాధనలు, ఉత్సవాల వైభవం ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తులకు నిరంతరం చేరేలా ఆధునిక ప్రసార వ్యవస్థలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు. వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవాలయం వేల సంవత్సరాల చరిత్ర కలిగిన శైవ క్షేత్రంగా ప్రసిద్ధి చెందింది. తెలంగాణతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో ఇక్కడికి వస్తుంటారు. ప్రతిరోజు జరిగే అభిషేకాలు, పూజలు, శివరాత్రి ఉత్సవాలు, జాతరలను ప్రత్యేక ఛానల్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేస్తే దేశ విదేశాల్లోని భక్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అభిప్రాయపడుతున్నారు. గోదావరి తీరం వద్ద వెలసిన ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం తెలంగాణలో అత్యంత పురాతన వైష్ణవ క్షేత్రాలలో ఒకటిగా గుర్తింపు పొందింది. ఈ క్షేత్రానికి సంబంధించిన పురాణ గాథలు, వేద సంప్రదాయాలు, బ్రహ్మోత్సవాలు, ధార్మిక కార్యక్రమాలను ప్రత్యేక ఛానల్ ద్వారా ప్రసారం చేయడం ద్వారా ఆధ్యాత్మిక పర్యాటకాన్ని మరింత అభివృద్ధి చేయవచ్చని సూచిస్తున్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అభివృద్ధి చేసిన యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం దేశంలోనే అత్యంత వైభవోపేతమైన ఆలయ సముదాయాలలో ఒకటిగా నిలిచింది. యాదాద్రి పునర్నిర్మాణ వైభవం, శిల్పకళా సంపద, నిత్య సేవలు, బ్రహ్మోత్సవాలు, వేద కార్యక్రమాలను ప్రత్యేక ఛానల్ ద్వారా ప్రసారం చేస్తే ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తులకు ఆలయ విశిష్టత మరింత చేరువవుతుందని పేర్కొంటున్నారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం తెలుగు ప్రజల ఆరాధ్య క్షేత్రంగా ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. భక్త రామదాసు చరిత్రతో ముడిపడిన ఈ ఆలయంలో జరిగే శ్రీరామనవమి కల్యాణ మహోత్సవాలు దేశ విదేశాల్లో విశేష ఆదరణ పొందుతున్నాయి. ప్రత్యేక ఆధ్యాత్మిక ఛానల్ ద్వారా రామదాసు కీర్తనలు, రామాయణ ప్రవచనాలు, నిత్యారాధనలు, ఉత్సవాలను నిరంతరం ప్రసారం చేయడం ద్వారా భక్తి భావనను మరింత విస్తరించవచ్చని భావిస్తున్నారు. ప్రత్యేక దేవాలయ ఛానళ్లు కేవలం పూజా కార్యక్రమాలకే పరిమితం కాకుండా తెలంగాణ జానపద కళలు, హరికథలు, భజనలు, వేదపారాయణాలు, పురాణ ప్రవచనాలు, ఆధ్యాత్మిక చర్చలు, సాహిత్య కార్యక్రమాలు, సంగీత కచేరీలను కూడా ప్రసారం చేసే వేదికలుగా ఉపయోగపడతాయని పేర్కొంటున్నారు. దీని ద్వారా తెలంగాణ సంస్కృతి, భాష, సాహిత్యం, సంప్రదాయాలు భావితరాలకు చేరే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో టెలివిజన్‌తో పాటు మొబైల్ యాప్‌లు, యూట్యూబ్ ప్రత్యక్ష ప్రసారాలు, ఓటీటీ వేదికలు, సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లను కూడా అనుసంధానం చేయాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు. దీని ద్వారా ప్రపంచంలోని ప్రతి మూలలో ఉన్న తెలంగాణ ప్రజలు తమ ఆరాధ్య దేవాలయాలతో అనుసంధానమయ్యే అవకాశం కలుగుతుందని అభిప్రాయపడుతున్నారు. తెలంగాణ ఆధ్యాత్మిక సంపదను ప్రపంచానికి పరిచయం చేయడంతో పాటు భక్తులకు మరింత చేరువయ్యేలా రాష్ట్ర ప్రభుత్వం, దేవాదాయ శాఖ, దేవస్థానాల పాలక మండళ్లు ప్రత్యేక ఆధ్యాత్మిక టీవీ ఛానళ్లు లేదా సమగ్ర తెలంగాణ దేవాలయ భక్తి ఛానల్ ఏర్పాటుపై దృష్టి సారించాలని విశ్లేషకుడు ఆళవందార్ వేణు మాధవ్ కోరారు. భక్తుల చిరకాల ఆకాంక్షను నెరవేర్చే దిశగా ప్రభుత్వం చొరవ చూపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## రైలు కింద పడి ఆర్మీ జవాన్ మృతి

### భార్య మందలింపుతో మనస్తాపం.. విషాదాంతం



**,ఆసిఫాబాద్ జూన్ 7: ప్రజా జ్యోతి** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం బురదగూడ గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ కొట్రంగి సురేశ్ (32) రైలు కింద పడి మృతి చెందిన ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం, అస్సాంలో విధులు నిర్వహిస్తున్న సురేశ్ మూడు రోజుల క్రితం సెలవుపై స్వగ్రామానికి వచ్చాడు. మద్యం సేవించడం మానేయాలని భార్య మందలించడంతో ఆయన మనస్తాపానికి గురైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ క్రమంలో శనివారం రాత్రి రైల్వే పట్టాలపైకి వెళ్లిన సురేశ్ రైలు కింద పడి మృతి చెందినట్లు సమాచారం. ఘటనపై సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ సురేశ్ గౌడ్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. సురేశ్ మృతితో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు విషాదంలో మునిగిపోయారు.

## లుంబిని దీక్ష భూమిలో ఘనంగా బుద్ధ వందనం



**ఆసిఫాబాద్, జూన్ 7 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని లుంబిని దీక్ష భూమిలో ప్రతి ఆదివారం నిర్వహించే వారాంత బుద్ధ వందన కార్యక్రమం ఈ వారం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. వి.వి. కార్స్ రియల్ ఎస్టేట్ డీల్స్ విజయవంతమైన సందర్భంగా నిర్వాహకుడు వైరాగడే లోహజీ భక్తులకు అరటి, ఖర్జూరం, చెర్రీ పండ్లతో పాటు మిక్స్‌డ్ హనీ డ్రై ఫ్రూట్స్‌ను ప్రసాదంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వక్తలు బుద్ధుని శాంతి, సమానత్వం, మానవతా విలువల బోధనలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో లుంబిని సెంటర్ కమిటీ అధ్యక్షుడు మసాదే ప్రశాంత్, కౌన్సిలర్ జాడి వినోద్, దుర్గం తుకారాం, వైరాగడే రాజ్‌కుమార్, అనిల్, చెంద్రీ పెంటయ్య, దుర్గం సుధాకర్, చునర్కర్ తుకారాం, ఉప్రే వినేష్ తదితరులతో పాటు 69 గ్రామాల నుంచి వచ్చిన బౌద్ధ ఉపాసకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బహిర్భూమికి వెళ్లి ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి





**జన్నారం,జూన్7(ప్రజాజ్యోతి)** బహిర్భూమికి వెళ్లి ప్రమాదవశాత్తు బావిలో పడి చనిపోయిన ఘటన మండలంలోని చింతగూడ గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్.ఐ గుర్రం ఉదయ్ కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం జన్నారం మండలంలోని చింతగూడ గ్రామానికి చెందిన గజ్జెల భూపతి(30) వారి దగ్గర పనిచేసే చక్రం లచ్చుతో కలిసి ఆదివారం ఉదయం ఏడు గంటలకు కవులు చేస్తున్న చింతగూడ గ్రామ శివారులోని ఆకుల నాగన్న భూమిలో గల మొక్కజొన్న పంట వ్యర్థాలను తొలగించడానికి వెళ్లారు. గజ్జేల భూపతి బహిర్భూమికి వెళ్లి పక్కనే ఉన్న బియ్యాల మల్లేష్ భూమిలో గల వ్యవసాయ బావి వద్దకు వెళ్లి కడుక్కునే సమయంలో ప్రమాదవశాత్తు బావిలో పడి నీట మునిగి చనిపోయాడని మృతుడి తండ్రి మల్లేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఉదయ్ కిరణ్ తెలిపారు. మృతుడికి వివాహమై సంవత్సరం కాగా, ప్రస్తుతం మృతుడి భార్య గర్భిణీ. ఈ విషాద ఘటనతో కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది, భార్య, కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరు మున్నేరుగా విలపించారు

# బీజేపీ అసత్య ప్రచారాలు మానుకోవాలి

: వొడ్నాల శ్రీనివాస్

**రామకృష్ణాపూర్,జూన్ 7 (ప్రజా జ్యోతి):**రామకృష్ణాపూర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వొడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ అభివృద్ధి పనులపై మాట్లాడలేని బీజేపీ నాయకులు వ్యక్తిగత విమర్శలు, అసత్య ప్రచారాలతో రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కృషితో జాతీయ రహదారి విస్తరణ, రైల్వే ప్రాజెక్టులు, ఎన్టీపీసీ విస్తరణ, జోడువాగుల సమస్య పరిష్కారం వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు సాగుతున్నాయని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించి ప్రజలపై పడుతున్న ఆర్థిక భారాన్ని తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై బీజేపీ నాయకులు ప్రజలకు సమాధానం చెప్పాలని కోరారు. అభివృద్ధి పనులను విస్మరించి కేవలం ప్రచార రాజకీయాలు చేయడం సరైంది కాదని అన్నారు.ఈ సమావేశంలో



కౌన్సిలర్లు మల్లేష్, ప్రభాకర్, పట్టణ ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులు గోపు రాజం, బత్తుల వేణు, ఏల్పుల సత్యనారాయణ, సురేందర్, కార్యదర్శులు గోళ్ల మల్లేష్, నర్రా శ్రీనివాస్, భైర మల్లేష్, కార్యవర్గ సభ్యులు పోగుల లచ్చులు, మైనారిటీ అధ్యక్షుడు అఫ్జల్ లాడెన్, మహిళా నాయకురాళ్లు దీప, పుష్ప, నాయకులు కొక్కుల సతీష్, దాముక రమేష్, రంజిత్, రాంసాయి, లక్ష్మారెడ్డి, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి రాజ్యాధికార సమరభేరిని విజయవంతం చేయాలి

## తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా నాయకుడు మహేష్ వర్మ పిలుపు

**మంచిర్యాల, 7, జూన్ (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా నస్పూర్ మండల కేంద్రంలోని సీసీసీ కార్నర్‌లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో కార్నర్ మీటింగ్‌ను నిర్వహించారు. మండల అధ్యక్షుడు బూర రవీందర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి పార్టీ జిల్లా నాయకుడు మహేష్ వర్మ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జూలై 5న భువనగిరిలోని బెల్లి లలితా ప్రాంగణంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో, తీన్మార్ మల్లన్న నాయకత్వంలో నిర్వహించ నున్న "రాజ్యాధికార సమరభేరి" సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాజ్యాధికార సాధనే లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ మహాసభకు లక్షలాది మంది బహుజనులు హాజరుకావాలని కోరారు. ఉద్యమాల పోరుబాటకు చారిత్రక కేంద్రంగా నిలిచిన భువనగిరి వేదికగా బహుజన రాజ్యాధికార సాధన కోసం సమరశంఖం పూరించనున్నట్లు తెలిపారు. మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న 18 మండలాల బహుజన మేధావులు, యువత, సామాజిక వర్గాల ప్రతినిధులు పెద్దఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. "అధికారం -- ఆత్మగౌరవం



వాటా" అనే నినాదంతో యువత ముందుకు రావాలని పిలుపు నిచ్చిన ఆయన, రానున్నది బీసీల రాజ్యమేనని అన్నారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ ద్వారా, తీన్మార్ మల్లన్న నాయకత్వంలోనే బహుజనులకు రాజ్యాధికారం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. మహనీయుల ఆశయాలకు అనుగుణంగా సామాజిక తెలంగాణ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు .ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి పదాల శివతేజ, నస్పూర్ మండల నాయకులు బొంగోని విద్యాసాగర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.సెప్టెంబర్ 6-8 తేదీల్లో కరీంనగర్‌లో జరిగే ఏఐటీయూసీ రాష్ట్రమ

# తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అదనపు ప్రధాన కార్యదర్శిగా ముక్త శ్రీనివాస్ నియామకం

**మంచిర్యాల ప్రతినిధి జూన్ 7 ప్రజా జ్యోతి** ఆర్యవైశ్య సమాజ అభ్యున్నతి, ఐక్యత సేవా కార్యక్రమాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న మంచిర్యాలకు చెందిన ముక్త శ్రీనివాస్ ను తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అదనపు ప్రధాన కార్యదర్శిగా మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ ఆదివారం నియమించారు. తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ ఇటీవల జరిగిన ఎన్నికల్లో కీలకపాత్ర వహించిన ముక్త శ్రీనివాసు నియామకం పట్ల మంచిర్యాల జిల్లా ఆర్యవైశ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వాసవి క్లబ్ అంతర్జాతీయ ఉపాధ్యక్షులుగా, మంచిర్యాల జిల్లా ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షులుగా, మంచి గల పట్టణ ఆర్యవైశ్య సంఘాల చైర్మన్గా కొనసాగుతున్న ఆయన రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శిగా మరింత ఆర్యవైశ్యుల ఐక్యతకు కృషి చేస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. మంచిర్యాల పట్టణ, జిల్లా ఆర్యవైశ్యుల ఉన్నతికి తన వంతు బాధ్యతగా ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవలందిస్తారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. సేవా దృక్పథం, సమాజం పట్ల ఉన్న



అంకితభావం, నాయకత్వ లక్షణాలు, కార్యదీక్ష ఈ బాధ్యతను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు దోహదపడతాయని పలు ఆర్యవైశ్య నాయకులు ఆశాబావం వ్యక్తం చేశారు.

# బూత్ పటిష్టమైతేనే విజయం సాధ్యం: సుగుణక్క

### బూత్ స్థాయిలో బలోపేతం చేయండి: బీఎల్ఏలకు డీసీసీ చీఫ్ పిలుపు



**ఆసిఫాబాద్ జూన్ 7 ప్రజా జ్యోతి** బూత్ స్థాయిలో పటిష్టమైన వ్యవస్థ ఏర్పడితేనే కాంగ్రెస్ పార్టీ విజయానికి బలమైన పునాది పడుతుందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క అన్నారు. ఆదివారం కాగజ్‌నగర్‌లోని రన్ గ్రాండ్ హోటల్‌లో సిర్పూర్-కాగజ్‌నగర్ నియోజకవర్గ బీఎల్ఏల శిక్షణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విఠల్‌తో కలిసి ఆమె పాల్గొన్నారు. ఎన్నికల సంఘం నిబంధనలు, ఓటరు జాబితాల నిర్వహణపై ప్రతి బీఎల్ఏ స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఇంటింటికీ వెళ్లి అర్హులను ఓటరుగా నమోదు చేయించడం, జాబితాలోని లోపాలు సరిదిద్దడం వంటి బాధ్యతలు సమర్థంగా నిర్వర్తించాలని కోరారు. బీఎల్ఏలు పార్టీకి కళ్లు చెవుల్లా వ్యవహరించాలని, రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ముఖ్య అతిథులు మోహన్, నరేష్ రాథోడ్ బీఎల్ఏలకు శిక్షణ ఇచ్చారు. ఓటరు జాబితా సవరణలు, ఫారమ్‌ల వినియోగం, ఎన్నికల విధివిధానాలపై వివరించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అనిల్ కుమార్, డీసీసీ ప్రధాన కార్యదర్శి దుర్గం జానకి రామ్, మాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్యామ్ రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ దస్తగిరి, కౌన్సిలర్లు, డీసీసీ కార్యవర్గ సభ్యులు, మండలాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా వాసులు గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించడం అభినందనీయం

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, 7, జూన్ (ప్రజాజ్యోతి):**హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో మే 29న జరిగిన హల్లెల్ మ్యూజిక్ స్కూల్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా వాసులు రికార్డు సాధించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో రికార్డు సాధించిన బొడ్డు కవిత, బొడ్డు అన్విత ఏంజిల్‌లను కలెక్టర్ అభినందించారు. 22 దేశాల నుండి 2 వేల మంది కీబోర్డ్ వాయిద్యకారులు పాల్గొన్న గిన్నిస్ అచీవర్స్ మీట్‌లో ప్రతిభ కనబరిచిన 777 మంది విద్యార్థులు ఎంపికయ్యారని, వీరిలో జిల్లాకు చెందిన తల్లి, కూతుళ్లు ఎంపిక కావడం అభినందనీయమని తెలిపారు. జిల్లాకు చెందిన ప్రతిభావంతులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తూ జిల్లా ఖ్యాతిని ఇనుమడింపజేయడం సంతోషకరమని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బొడ్డు రాజలింగు తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి లాడ్జీల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన డీసీపీ భాస్కర్

**నాకాబందీ, వాహనాల తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు**

**లాడ్జీల్లో బస చేసే వారి పూర్తి వివరాలు నమోదు చేయాలని యాజమాన్యాలకు ఆదేశాలు**

**మంచిర్యాల, 7, జూన్ , (ప్రజా జ్యోతి):**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఆదేశాల మేరకు మంచిర్యాల జోన్ పరిధిలో శనివారం అర్ధరాత్రి విస్తృత స్థాయిలో నాకాబందీ, వాహనాల తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. ఈ తనిఖీలను మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ స్వయంగా పర్యవేక్షిస్తూ క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించారు. మంచిర్యాల పట్టణంలోని ఐబీ చౌరస్తా, లక్ష్మీ థియేటర్ ప్రాంతాల్లో ఏసీపీలు, సీఐలు, ఎస్ఐలు, పోలీసు సిబ్బందితో కలిసి ప్రత్యేక నాకాబందీ నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకున్నారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని గుర్తించేందుకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. అనంతరం పట్టణంలోని పలు లాడ్జీల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టిన డీసీపీ భాస్కర్, రికార్డులను పరిశీలించి గదుల్లో బస చేస్తున్న వ్యక్తుల వివరాలను సేకరించి ధృవీకరించారు. లాడ్జీల యాజమాన్యాలు, నిర్వాహకులకు పలు సూచనలు జారీ చేస్తూ, లాడ్జీలకు వచ్చే ప్రతి వ్యక్తి ఆధార్ కార్డు, ఫోన్ నంబర్ తదితర వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని ఆదేశించారు.



వారి గుర్తింపు పత్రాలను పూర్తిగా పరిశీలించి ధృవీకరించాలని సూచించారు. అలాగే లాడ్జీల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, అవి నిరంతరం పనిచేసేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాలు, జిల్లాలు లేదా ప్రాంతాల నుంచి వచ్చిన వారి వివరాలను ప్రత్యేకంగా నమోదు చేయాలని, వారి కదలికలు అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.ప్రజల భద్రత, నేరాల నియంత్రణ, అనుమానాస్పద వ్యక్తుల గుర్తింపు లక్ష్యంగా ఇటువంటి ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని డీసీపీ భాస్కర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల టౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రమోద్‌రావు, ఎస్ఐ ఆది మధుసూదన్‌తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 6-8 తేదీల్లో కరీంనగర్‌లో జరిగే ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

**కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐక్య పోరాటాలు అవసరం**

**ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు**

**మంచిర్యాల, 7, జూన్ (ప్రజాజ్యోతి):** కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐక్య పోరాటాలు అవసరం అని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు అన్నారు .సెప్టెంబర్ 6, 7, 8 తేదీల్లో కరీంనగర్‌లో జరగనున్న ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల దాసు పిలుపునిచ్చారు. మంచిర్యాలలోని సీపీఐ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన ఏఐటీయూసీ మంచిర్యాల పట్టణ 4వ మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ మాట్లాడుతూ దేశంలో కార్మికుల పరిస్థితి రోజురోజుకు అధ్వాన్నంగా మారుతోందన్నారు. అనేక రంగాల్లో కార్మికులకు క్రమబద్ధీకరణ లేకపోవడం, కనీస వేతనాలు అందకపోవడం, ఉద్యోగ భద్రత లేకపోవడం వంటి సమస్యలు తీవ్రంగా వేధిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా కార్మికుల సమస్యల పరిష్కారంపై నిర్లక్ష్య ధోరణి కొనసాగుతోందని విమర్శించారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం సంఘటిత పోరాటాలే మార్గమని, రాష్ట్ర మహాసభలను విజయవంతం చేసి




కార్మిక ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

**నూతన పట్టణ కమిటీ ఎన్నిక...**

ఈ సందర్భంగా ఏఐటీయూసీ మంచిర్యాల పట్టణ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షురాలిగా బి. విజయలక్ష్మి, ఉపాధ్యక్షుడిగా పోరండ్ల సంపత్, ప్రధాన కార్యదర్శిగా మధు, కార్యదర్శిగా పానుగంటి సత్యనారాయణ ఎన్నికయ్యారు. సభ్యులుగా కుసుమ, అరుణ, హరీష్, ప్రశాంత్, రాకేష్, రజిని, కె. పద్మలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కలిందర్ అలీ ఖాన్, మిట్టపల్లి పౌలు, దేవి పోచన్న, యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న చైర్ పర్సన్



**రామకృష్ణాపూర్,జూన్ 7 (ప్రజా జ్యోతి):**క్యాతనపల్లి మున్సిపాలిటీ 15వ వార్డులోని గ్లోరియస్ చర్చిలో నిర్వహించిన ఏడు రోజుల ఉపవాస దీక్ష ముగింపు ప్రార్థన కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గోడిశెల సంధ్యారాణి, బీఆర్ఎస్ నాయకుడు డాక్టర్ రాజా రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో కౌన్సిలర్ ఆర్నె సంధ్యారాణి–సతీష్, టైలర్ రాజు, సుధాకర్, అమ్మక్క, రామిడి లక్ష్మీకాంత్, మణికుమార్, పాస్టర్ రమేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం తరలింపులో జాప్యం వద్దు

**కొనుగోలు ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలి**

**అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు ఆదేశం**





**మంచిర్యాల, 7, జూన్ (ప్రజాజ్యోతి):** జిల్లాలో కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని తక్షణమే కేటాయించిన రైస్ మిల్లులు, గోదాములకు తరలించి కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు అధికారులను ఆదేశించారు. ఆదివారం కోటపల్లి మండలం దేవులవాడ, వేమనపల్లి మండలం గొర్లపల్లి గ్రామాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో, దస్నాపూర్ గ్రామంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ తుది దశకు చేరుకుందని తెలిపారు. ఇప్పటికే కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా రవాణా చేసి కొనుగోలు ప్రక్రియను పూర్తిచేయాలని సూచించారు. ధాన్యం తరలింపునకు అవసరమైన మేరకు హమాలీల సంఖ్యను పెంచి వేగవంతంగా పనులు నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం వేమనపల్లి మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన ఆయన, వరి ధాన్యం తరలింపునకు అవసరమైన రవాణా ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రవాణా గుత్తేదారులతో ఫోన్‌లో మాట్లాడి అదనపు లారీలను వెంటనే అందుబాటులో ఉంచాలని సూచించారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన ఈరోజు రాత్రి కల్లా తరలించి జిల్లాలో కొనుగోలు ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ తనిఖీల్లో ఆయా మండలాల తహసీల్దార్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆహార భద్రతా నిబంధనలు పాటించాలి

..జిల్లా ఆహార భద్రత అధికారి జి.మహేష్



**మంచిర్యాల ప్రతినిధి జూన్ 7 (ప్రజా జ్యోతి):** జిల్లాలోని హోటళ్ళు, స్వీట్ షాపులు, బేకరీ, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు ఆహార సంబంధిత వ్యాపార నిర్వహకులు ఆహార భద్రతా నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని జిల్లా ఆహార భద్రత శాఖ అధికారి జి.మహేష్ అన్నారు. ప్రపంచ ఆహార భద్రత దినోత్సవం సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని నార్త్ ఇన్ హోటల్ లో హోటళ్ళు, స్వీట్ షాపులు, బేకరీ, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల నిర్వాహకులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి ఆహార భద్రత శాఖ డిజిగ్నేటెడ్ అధికారి బి. వాసు రామ్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆహార భద్రత అధికారి మాట్లాడుతూ ఆహార సంబంధిత వ్యాపారం చేసే వారందరూ భద్రత నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే ఆహార ఉత్పత్తులను తయారు చేయకూడదని, ఆహార ఉత్పత్తుల తయారీలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, తాజా నిత్యావసర సరుకులను వినియోగించాలని తెలిపారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించడం జరిగిందని, ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించాలని తెలిపారు. ఆహార భద్రత శాఖ ఆధ్వర్యంలో సంస్థల తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 65 మంది ఎఫ్ బి ఓ లు, జిల్లా కేంద్రంలోని హోటళ్ళు, స్వీట్ షాపులు, బేకరీ, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల నిర్వాహకులు పాల్గొన్నారు.

## దంతన్ పల్లి పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే బొజ్జు





**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 7 (ప్రజా జ్యోతి)**ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలం దంతన్ పల్లిలో పో చమ్మ తల్లి బోనాలు, జాతర కు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు తీ ర్చుకున్నారు. నియోజకవర్గ ప్రజలంతా క్షేమంగా ఉండాల న్నారు. ప్రజా ప్రభుత్వంలో ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నార్మల్ డెలివరీలకు గుడ్ బై!సీ -సెక్షన్లకు రెడ్ కార్పెట్!



**మంచిర్యాలరూరల్ జూన్07(ప్రజాజ్యోతి)** మాతృత్వం ఓపవిత్రమైన జీవన ఘట్టం.అదే ప్రసవాన్ని కొందరు ప్రైవేట్ ఆసుపత్రులు భారీ వ్యాపారంగా మార్చుతున్నాయనే విమర్శలు మంచిర్యాల జిల్లాలో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. సాధారణ ప్రసవం ద్వారా ఆరోగ్యంగా బిడ్డకు జన్మనివ్వగల పరిస్థితి ఉన్నప్పటికీ,సీ-సెక్షన్ల వైపు గర్భిణులను మళ్లిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లాలోని కొన్ని ప్రైవేట్ నర్సింగ్ హోమ్‌లు,మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో సీ-సెక్షన్ ఆపరేషన్ పేరిట రూ.35 వేల నుంచి రూ.50 వేల వరకు వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు కన్సల్టేషన్ ఫీజుల పేరుతో రూ.500 వరకు వసూలు చేయడం కూడా ప్రజల్లో అసంతృప్తికి కారణమవుతోంది. గడిచిన 5 నెలల కాలంలోనే అత్యధిక సీ -సెక్షన్ ఆపరేషన్లు చేసి ప్రసూతి ఆసుపత్రుల వైద్యులు లక్షల రూపాయలు దండుకున్నారు.ముఖ్యంగా బర్త్ రూట్స్ సూపర్ స్పెషలిటీ ఆసుపత్రి 231,శ్రీలత మల్టీ సూపర్ స్పెషాలిటీ 160,సత్య విజయ ఆర్థో అండ్ మేటర్నిటీ హాస్పిటల్104,నందిని నర్సింగ్ హోంలో 81 సీసెక్షన్ ఆపరేషన్లు జరిగాయి.మంచిర్యాల జిల్లాగా మారిన నాటి నుండి కొన్ని ప్రైవేట్ ప్రసూతి ఆసుపత్రుల్లో వందల సంఖ్యలో సీ-సెక్షన్‌లు నిర్వహించినట్లు సమాచారం. సాధారణ ప్రసవానికి అవకాశం ఉన్న సందర్భాల్లో కూడా "బిడ్డకు ప్రమాదం","తల్లి ప్రాణాలకు ముప్పు"వంటి కారణాలు చూపించి కుటుంబ సభ్యులను ఆందోళనకు గురిచేసి ఆపరేషన్‌లకు ఒప్పిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.సాధారణ ప్రసవానికి తక్కువ ఖర్చు అయ్యే పరిస్థితిలో,సీ-సెక్షన్ల ద్వారా ఆసుపత్రులకు అధిక ఆదాయం అర్జించాలనే దుర్బుద్ధితో ఆపరేషన్లు నిర్వహిస్తున్నాయని నిపుణులు ఆరోపిస్తున్నారు. ప్రసవం అనంతరం మహిళలు శారీరకంగా కోలుకోవడానికి నెలల సమయం పట్టడమే కాకుండా, భవిష్యత్తులో ఆరోగ్య సమస్యలు ఎదురయ్యే అవకాశం కూడా ఉందని వైద్య నిపుణులు చెబుతున్నారు.ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపించిందనే అభిప్రాయం ప్రజల్లో వ్యక్తమవుతోంది.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కేవలం నోటీసులతో సరిపెడుతోందా? లేక నిజంగా చర్యలు తీసుకుంటోం దా?అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.వైద్యుల వాదన మరోలా ఉంది. ప్రస్తుతం గర్భిణీల్లో అధికంగా రిస్క్ కేసులు పెరిగాయని,తల్లి-శిశువు భద్రత దృష్ట్యా అత్యవసర పరిస్థితుల్లో సీ-సెక్షన్‌లు తప్పనిసరిగా మారుతున్నాయని వారు తెలపడం హాస్యాస్పదం.అనవసర సీ-సెక్షన్‌లపై సమగ్ర విచారణ జరిపి,సాధారణ ప్రసవాలను ప్రోత్సహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ప్రసవం పేరుతో జరుగుతున్న ఈ వ్యవహారం వైద్య అవసరమా?లేక వ్యాపార ధోరణా?అనే ప్రశ్నకు సమాధానం దొరకాల్సి ఉంది.ఇప్పటికైనా ప్రభుత్వంతో పాటుగా జిల్లా కలెక్టర్ అనవసర ఆపరేషన్లు చేపడుతున్న ప్రసూతి వైద్యుల పైకఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధితో మెరుగైన వైద్య సేవలు





## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, 7, జూన్ (ప్రజాజ్యోతి):**జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులను అభివృద్ధి చేస్తూ ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంచిర్యాల జిల్లా నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో నిర్వహించిన ఆసుపత్రుల అభివృద్ధి సంఘం సమావేశంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి పర్యవేక్షకులు వేదవ్యాస్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి అభివృద్ధి పనుల కోసం అవసరమైన బడ్జెట్ కేటాయింపునకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ఆసుపత్రి మౌలిక వసతుల అభివృద్ధి, సిబ్బంది నియామకం, నిర్వహణ, అంబులెన్స్ సేవలు తదితర అంశాలకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు వెల్లడించారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద శస్త్రచికిత్సలు, వైద్య పరికరాల కొనుగోలు, పెండింగ్ బిల్లుల చెల్లింపుల కోసం రూ.2.88 కోట్ల నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి కుటుంబ సభ్యులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచిస్తూ నర్సులు, సిబ్బంది, భద్రతా సిబ్బందికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఆసుపత్రి వార్డులు, పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణను పకడ్బందీగా చేపట్టాలని, ఆసుపత్రి ప్రాంగణంలో ఉమ్మివేసే వారిపై జరిమానాలు విధించాలని సూచించారు. మిషన్ భగీరథ పథకం ద్వారా ఆసుపత్రికి నల్లా కనెక్షన్ అందించనున్నట్లు పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన మరిన్ని సౌకర్యాల కల్పన కోసం ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆహార భద్రతా నిబంధనలు పాటించాలి

## మంచిర్యాల జిల్లా ఆహార భద్రత అధికారి జి. మహేష్





**మంచిర్యాల, 7, జూన్ (ప్రజాజ్యోతి):** జిల్లాలోని హోటళ్లు, స్వీట్ షాపులు, బేకరీలు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు సహా ఆహార సంబంధిత వ్యాపారాలను నిర్వహిస్తున్న వారందరూ ఆహార భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఆహార భద్రత అధికారి జి. మహేష్ సూచించారు. ప్రపంచ ఆహార భద్రత దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం జిల్లా కేంద్రంలోని నార్త్ ఇన్ హోటల్‌లో హోటళ్లు, స్వీట్ షాపులు, బేకరీలు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల నిర్వాహకులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లా ఆహార భద్రత శాఖ డిజిగ్నేటెడ్ అధికారి బి. వాసు రామ్‌తో కలిసి కార్యక్రమానికి హాజరైన జి. మహేష్, ఆహార సంబంధిత వ్యాపారాలు నిర్వహించే ప్రతి ఒక్కరూ భద్రతా ప్రమాణాలను ఖచ్చితంగా అమలు చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే ఆహార ఉత్పత్తులను తయారు చేయరాదని, ఆహార పదార్థాల తయారీలో నాణ్యత ప్రమాణాలు పాటించడంతో పాటు తాజా నిత్యావసర సరుకులను మాత్రమే వినియోగించాలని సూచించారు. ఆహార తయారీ, నిల్వ, విక్రయ ప్రక్రియల్లో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని ప్రభుత్వం నిషేధించిన నేపథ్యంలో ఆహార వ్యాపార సంస్థలు ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నియంత్రించాలని సూచించారు. జిల్లాలో ఆహార భద్రత శాఖ ఆధ్వర్యంలో హోటళ్లు, రెస్టారెంట్లు, స్వీట్ షాపులు, బేకరీలలో తరచూ తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆహార భద్రతా నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వినియోగదారులకు నాణ్యమైన, సురక్షితమైన ఆహారం అందించడం ప్రతి ఆహార వ్యాపార నిర్వాహకుడి బాధ్యత అని అన్నారు. ప్రపంచ ఆహార భద్రత దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా కేంద్రానికి చెందిన హోటళ్లు, స్వీట్ షాపులు, బేకరీలు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల నిర్వాహకులతో పాటు 65 మంది ఫుడ్ బిజినెస్ ఆపరేటర్లు (ఎఫ్‌బీఓలు) పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆహార భద్రత, పరిశుభ్రత ప్రమాణాలు, నాణ్యత నియంత్రణ, వినియోగదారుల ఆరోగ్య పరిరక్షణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

# వీబీ రాంజీ పథకం రద్దు చేయాలి





**పాత ఉపాధి హామీ చట్టం పునరుద్ధరణ చేయాలి**

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్ రాములు**

**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 7 (ప్రజా జ్యోతి)**గ్రామీణ పేదలను మరింత పేదలుగా మార్చే వీబీ రాంజీ పథకంరద్దు చేసి పాతమహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పునరుద్ధరణ చేయాలనీ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్ రాములు డిమాండ్ చేశారు. ఆదివారం భాశెట్టి మాధవరావు భవన్ లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా 4 వ మహాసభలు ఘనంగా జరిగాయి. ముందుగా కామ్రేడ్ సుందర య్య చిత్ర పటానికి పూల మాల వేసి నివాళి అర్పించి, అమర వీరులకు శ్రద్ధాంజలి ఘటించి నివాళి అర్పించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు స్వామి అధ్యక్ష తన జరిగిన మహాసభలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్ హాజరై మహాసభ ప్రారంభ ఉపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం గ్రామీణ పేదలకు ఆర్థికంగా బలోపేతం చేసే ఉపాధి చట్టం నిర్వీర్యం చేయడం ఆపాలని డిమాండ్ చేశారు. నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతూ పేదల నడ్డి విరుస్తూ భారాలు మోపుతుందని, పేద ప్రజలపై ధరల భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. జులై 1న దేశ వ్యాప్తంగా పాత ఉపాధి హామీ చట్టం పునరుద్ధరణ చే యాలనే డిమాండ్ తో జరిగే దేశ వ్యాప్త నిరసనలు జయప్రదం చేయాలనీ పిలుపు నిచ్చా రు. జూన్ 20, 21, 22 మహ బూబ్ నగర్ లో జరిగే సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలనీ ఈ మహాసభ లకు త్రిపుర మాజీ ముఖ్య మంత్రి మాణిక్ సర్కార్ పాల్గొంటారని కూలీలు పేదలు జిల్లా ప్రజలు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలనీ పి లుపునిచ్చారు. జిల్లా కార్యదర్శిలంకా రాఘవులు వ్యవసాయ కూలీల సమస్యలపై తీర్మానం ప్రవేశ పెట్టారు. వీ బీ రాంజీ పథకం రద్దు చేసి పాత ఉపాధి హామీ చట్టం పునరు ద్ధరణ చేయాలని, కూలీ రేట్లను పెంచాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా పెంచాలని, వ్యవసాయ కార్మికులకు కేంద్ర సమగ్ర చట్టం తేవాలని, భూ సమస్యలను పరిష్కరించాలని, పేదలకు భూములు పం చాలని, కౌలు రైతుల సమ స్యలు పరిష్కరించాలని తది తర అనేక తీర్మాణాలను ఆ మోదించారు. ఈ కార్యక్రమంలో టిఎజిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూసం సచిన్, సీ ఐ టీయూ జిల్లా అధ్యక్షులు బొ జ్జ ఆశన్న, కార్యదర్శి అన్న మొల్ల కిరణ్, సంఘం జిల్లా అధ్యక్షులు నెల్ల స్వామి, కార్యదర్శి లంకా రాఘవులు, నాయ కులు ఆశన్న,డి చింటూ, రాజక్క, ఎన్ పిఆర్ డి జిల్లా అధ్యక్షులు అరిఫా తది తరులు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి, వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్, సీటు బెల్టు ధరించాలి

**సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి ఎలాంటి సమస్య ఎదురైనా పోలీసులను సంప్రదించాలి**

**కాగజ్నగర్ పోలీసుల ఆధ్వర్యంలోకమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం**

**సరైన పత్రాలు లేని 45 ద్విచక్ర వాహనాలు,2 ఆటోలు, 1 ట్రాలీ పై జరిమానాలు సిర్పూర్ కాగజ్నగర్ డి.ఎస్.పి, వహీదుద్దీన్:**



**జూన్ 7, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి)నియో జకవర్గంలోని సిర్పూర్ కాగజ్ నగర్ మండ లంలో కాగజ్నగర్ పోలీసు లు పోలీసుల ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితో కలిసి సీఐ ప్రేమ్ కుమార్ కమ్యూ నిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంకు డిఎస్పి వహీదుద్దీన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో వాహనాల తనిఖీ చేపట్టారు. సరైన ధృవ పత్రలు లేని 45 ద్విచక్ర వాహనాలను,2 రెండు ఆటోలు అదేవిధంగా 1 ట్రాలీ పై జరిమానాలు విధించారు. కాగజ్నగర్ డీఎస్పీ వహీదుద్దీన్ ప్రజల భద్రత కోసం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మత్తు పదార్థాలు, సైబర్ నేరాలు, రోడ్ సేఫ్టీ ఫైవ్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఎస్పి వహీదుద్దీన్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థా లకు దూరంగా ఉండాలని సూచించారు. వాహన దారులు సీటు బెల్టు, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని కోరారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు ఎదురైనా, ఎలాంటి సమస్యలు ఉన్న పోలీస్ శాఖను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ సీఐ ప్రేమ్ కుమార్‌తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన ఉట్నూర్ సర్పంచ్ అనిత శ్రీనివాస్

**ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా కృషి చే యాలి**

**ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**



**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 7 (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎ మ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సమక్షంలో ఉట్నూర్ మేజర్ గ్రా మపంచాయతీ సర్పంచ్ అనిత శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వార్డ్ మెంబర్ పందిరి భీమన్న, కాంగ్రెస్‌లో చేరిన స ర్పంచ్ మాట్లాడుతూ అధికార పార్టీ చేస్తున్న కార్యక్రమాలకు, ఎమ్మెల్యే నియోజకవర్గాన్ని చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రె స్ లో చేరుతున్నాం అని అన్నారు. కండువా వేసి పార్టీ లోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియ జేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# అంతరించిపోతున్న ప్రాచీన కళలకు జీవం పోయాలి

## కూచిపూడి నృత్య శిక్షణ పొందిన చిన్నారులకు సర్టిఫికెట్ల ప్రదానం







**మంచిర్యాల, 7,జూన్ ( ప్రజా జ్యోతి ):**మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 4వ, 5వ డివిజన్లలో గణేష్‌నగర్‌లో శ్రీనిధి నాట్యం కళాకారుల ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మర్ క్యాంపు ముగింపు కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. నెల రోజుల పాటు చిన్నారులకు కూచిపూడి నృత్యంలో శిక్షణ అందించిన అనంతరం 25 మంది చిన్నారులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.సంజన ఎలగంటి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిక్షణా శిబిరంలో గురువు వసుధ మేడం చిన్నారులకు కూచిపూడి నృత్యంలోని మౌలిక అంశాలను బోధించారు. కార్యక్రమంలో నటరాజ స్వామి విగ్రహానికి పూలమాలలు సమర్పించి, అంతరించిపోతున్న భారతీయ ప్రాచీన కళలకు పునర్జీవం కల్పించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా 4వ డివిజన్ కార్పొరేటర్ గుమ్మడి శ్రీనివాస్, 5వ డివిజన్ కార్పొరేటర్ తోటపల్లి రాజేశ్వరి, మాజీ ఎంపీటీసీ లాట్కూరి రాజలింగు, మాజీ వార్డు సభ్యుడు ఖ్యాతం సతీష్ పాల్గొని చిన్నారులను అభినందించారు. అలాగే చిన్నారుల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.కార్యక్రమంలో మాట్లాడిన కార్పొరేటర్ గుమ్మడి శ్రీనివాస్ కూచిపూడి నాట్యం భారతీయ సాంప్రదాయ నృత్య కళారూపాల్లో ఒక విశిష్టమైన కళ అని




పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లాలో మొవ్వ మండలంలోని కూచిపూడి గ్రామంలో ఈ నృత్య కళారూపం ఆవిర్భవించిందని తెలిపారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచానికి చాటిచెప్పే గొప్ప కళారూపంగా కూచిపూడి గుర్తింపు పొందిందన్నారు.2014 డిసెంబర్ 26 నుంచి 28 వరకు సిలికాన్ ఆంధ్ర ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని గచ్చిబౌలి బాలయోగి స్టేడియంలో నిర్వహించిన నాలుగో అంతర్జాతీయ కూచిపూడి నృత్య మహోత్సవంలో 6,327 మంది కళాకారులు ఒకే వేదికపై ప్రదర్శన ఇచ్చి గిన్నిస్ ప్రపంచ రికార్డు సాధించడం తెలుగు ప్రజలకు గర్వకారణమని ఆయన గుర్తుచేశారు.నేటి తరం పిల్లలకు మన సంస్కృతి, సంప్రదాయాలు, ప్రాచీన కళారూపాలపై అవగాహన కల్పించడం అత్యంత అవసరమని, కూచిపూడి వంటి కళలను సంరక్షించి భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఎలగంటి లక్ష్మి, శివ, సంజన ఎలగంటి, గురువు వసుధ మేడంను పాల్గొన్న ప్రజాప్రతినిధులు అభినందించారు. చిన్నారుల నృత్య ప్రదర్శనలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# పాఠశాలల పునర్వ్యవస్థీకరణ పై సీఎం నిర్ణయం పట్ల హర్షం

**: టీజీ ఎస్సీ,ఎస్టీ,టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జాడి రాజన్న.**



**జన్నారం,జూన్7(ప్రజాజ్యోతి)** ప్రభుత్వ పాఠశాలల పునర్వ్యవస్థీకరణ, నూతన విద్యా విధాన అమలుపై తెలంగాణ ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయాన్ని టీజీ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ ఫెడరేషన్ స్వాగతిస్తోందని రాష్ట్ర అధ్యక్షులు జాడి రాజన్న హర్షం వ్యక్తం చేశారు.జన్నారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు జాడి రాజన్న మాట్లాడుతూ, గతంలో రవాణా సౌకర్యాలు లేకపోవడంతో ప్రతి గ్రామంలో ఒక పాఠశాల అవసరం ఉండేదని, కానీ ప్రస్తుతం రవాణా వసతులు మెరుగుపడ్డాయని అన్నారు. తక్కువ మంది విద్యార్థులతో పాఠశాలలు నడపడం వల్ల నాణ్యమైన విద్య అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్న పాఠశాలలను ఒకే చోట విలీనం చేసి, దూర ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించాలని సూచించారు. ప్రతి తరగతిలో కనీసం 30 మంది విద్యార్థులు, ప్రతి సబ్జెక్టుకు ప్రత్యేక ఉపాధ్యాయులు ఉండేలా పునర్వ్యవస్థీకరణ చేయాలని కోరారు. ఇలా చేస్తేనే ఎస్సీ, ఎస్టీ నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందన్నారు.నర్సరీ నుండి 10వ తరగతి వరకు అన్ని వసతులతో కూడిన ఒకే పాఠశాల ఉండాలని, ముఖ్యంగా ప్రాథమిక స్థాయిలోనే నర్సరీ నుండి 5వ తరగతి వరకు ప్రతి సబ్జెక్టుకు ప్రత్యేక ఉపాధ్యాయుడు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఫెడరేషన్ డిమాండ్ చేసింది. ప్రాథమిక స్థాయి నుండే సబ్జెక్ట్ టీచర్లను కేటాయిస్తే పునాది బలపడి, కార్పొరేట్ స్థాయి విద్య అందడంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య భారీగా పెరుగుతుందని జాడి రాజన్న ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రభుత్వం తీసుకుంటున్న ఈ న్యాయమైన,చారిత్రాత్మక నిర్ణయానికి ఫెడరేషన్ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని, సంఘం తరపున పూర్తి సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. ఈ నూతన విద్యా విధానాన్ని ఎలాంటి ఆలస్యం చేయకుండా ఇదే విద్యా సంవత్సరం నుండి అమలు చేయాలని ముఖ్యమంత్రిని కోరారు.ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి దుర్గం శ్రీనివాస్, రిటైర్డ్ ఉపాధ్యాయుడు రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మానేయాలని భార్య మందలించడం తో మనస్థాపం చెంది మద్యం మత్తులో రైలు పట్టాలపై వెళ్లి

రైలు బండికి తగిలి మృతి చెందిన కొట్రంగి సురేష్ కుటుంబ సభ్యులు రైల్వే పోలీసులకు తెలిపిన కథనం

ఇన్వెస్టిగేషన్ చేస్తూ శవ పంచనామ పరీక్షలు జరిపి దహన నమస్కారాల నిమిత్తం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించాం:

నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం. కాగజ్ నగర్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ కే. సురేష్ గౌడ్:



**జూన్ 7, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) నియో జకవర్గంలోని సిర్పూర్ కాగజ్నగర్ మండలం బురదగూడ గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ కొట్రంగి సురేశ్ (32) రైలు కింద పడి మృతి చెందిన ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. కుటుంబ సభ్యులు రైల్వే పోలీసులకు తెలిపిన వివరాల ప్రకారం,అస్సాంలో విధులు నిర్వహిస్తున్న సురేశ్ మూడు రోజుల క్రితం సెలవుపై స్వగ్రామా నికి వచ్చాడు.మద్యం సేవించడం మానేయాలని భార్య మందలించడంతో ఆయన మనస్తాపానికి గురైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ క్రమంలో శనివారం రాత్రి రైల్వే పట్టాలపైకి వెళ్లిన సురేశ్ రైలు కింద పడి మృతి చెందినట్లు సమాచార ఘటన పై సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ సురేశ్ గౌడ్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. సురేశ్ మృతితో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు విషాదంలో మునిగిపోయారు.

# జాతీయ రహదారిపై ప్రమాదం: వాహనం ఢీకొని రెండు గేదెల మృతి



**నేరడిగొండ జూన్ 07 ( ప్రజ జ్యోతి):** మండలంలోని కుప్టి వద్ద జాతీయ రహదారి 44 దాటుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొని రెండు బర్రెలు (గేదెలు) అక్కడికక్కడే మృతి చెందాయి. స్థానికుల కథనం ప్రకారం... తీవ్రమైన ఎండల దృష్ట్యా నీటి దాహం తీర్చుకోవడానికి వచ్చిన ఈ మూగజీవాలు, తిరిగి రోడ్డు దాటుతుండగా వేగంగా వచ్చిన ఒక గుర్తుతెలియని వాహనం బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలైన రెండు బర్రెలు సంఘటనా స్థలంలోనే ప్రాణాలు విడిచాయి. సమాచారం అందుకున్న పాడిపశువుల యజమాని, స్థానికులు అక్కడికి చేరుకుని ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ రహదారిపై వాహనా లు మితిమీరిన వేగంతో వెళ్తుండటం వల్లే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# కొమరం నాగరావ్ సేవలు చిర స్మరణీయం

**ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**
**ఐటీడీఏ ఏటూరు నాగారం ఏ పీవో పదవి విరమణ**
**కార్యక్రమంలో పాల్గొన్న ఖా నాపూర్ ఎమ్మెల్యే**





**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 7 (ప్రజా జ్యోతి)** ఏటూరు నాగారం ఐటిడిఏ ఏ పీవో పదవి కొమరం నాగోరా వ్ చేసిన సేవలు చిరస్మరణీయమని ఖానాపూర్ ఎమ్మెల్యే వేద్మ బొజ్జు పటేల్ కొనియా డారు. ఆదిలాబాద్ జిల్లా ఉ ట్నూర్ మండల కేంద్రంలోని స్టార్ ఫంక్షన్ హాల్లో ఏటూరు నాగారం ఐటిడీఏ ఏపీవో జనరల్ కుంరం నాగోరావ్ పదవి విరమణ కార్యక్రమానికి నిర్మల్ డిసిసి అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ హాజరయ్యారు. ఎమ్మె ల్యేని ఏపీవో నా గోరావ్ కు టుంబీకులు సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే సభను ఉద్దేశించి మాట్లాడుతూ కుంరం నాగోరావ్ సేవలు చిరస్మ రణీయం అని, తాను పిసా కోఆర్డినేటర్‌గా ఆదివాసీ విద్యా ర్థి సంఘంలో ఉద్యమాలు చే సిన సమయంలో నాగోరావ్ ప్రోత్సాహం ఉండేదని, ఆయనకి తనకు చాలా మంచి అ నుబం ధం ఉందని అన్నారు. ఈ ప్రాంతంలో ఆయన పని చే సినప్పుడు ఏజెన్సీ ప్రాంత ప్రజలకు ఆయన ఎంతో ఉప యోగకరంగా ఉన్నారని, ఉద్యమ సమయంలోనూ యువతకు అండగా నిలి చారని, రిటైర్మెంట్ తర్వాత కూడా వారి సేవలు అలాగే ఉండాలని సమాజంలో గుర్తింపు పొందిన వ్యక్తిగా నేటి యువతకు నాయకుల కు, నాగోరావ్‌కి ఈ ప్రాంతంపట్ల అవగాహన, అనుభవం ఉన్నందున వారి సలహా సూచనలు అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబసభ్యులు, ఐటీడీఏ సిబ్బంది, వివిధ ఉద్యోగస్తులు, స్థానికులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమం వాయిదా



**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 7 (ప్రజా జ్యోతి)** సోమవారం (జూన్ 8) నిర్వహించాల్సిన ప్రజావాణి కార్య క్రమాన్ని వాయిదా వేస్తున్న ట్లు జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాన ప్రగతి ప్రణాళిక కార్యక్ర మంలో భాగంగా జిల్లాలో గ్రామసభలు, వార్డు సభలు నిర్వహించనున్న నేపథ్యంలో అధికారులు, ప్రజాప్రతినిధులు ఆయా కార్యక్రమాల్లో పాల్గొనాల్సి ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కలెక్టర్ కోరారు.

# వ్యాయమాన్ని నిత్య జీవిన చర్యలో ఒక భాగం చేయాలి







**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**
**జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో ఉత్సాహంగా '5 కె రన్'**

**ఆదిలాబాద్ బ్యూరో , జూన్ 7 (ప్రజా జ్యోతి)**వ్యాయామాన్ని నిత్య జీవన చర్యలో ఒక భాగం చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన '5కె రన్' స్థానిక ఇందిరా ప్రియ దర్శిని స్టేడియం నుంచి ప్రారం భమైన ఈ పరుగును జిల్లా అటవీ అధికారి ప్రశాంత్ బాజీ రావు పాటిల్ తో కలిసి ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఇందిరా ప్రియదర్శిని స్టేడియం నుండి కలెక్టర్ చౌక్, రాం నగర్ అక్కడి నుండి తిరిగి స్టే డియం వరకు ఉత్సాహ భరి తంగా విజయవంతంగా సాగిన ఈ 5కె రన్‌లో జిల్లా నలు మూలల నుండి వచ్చిన క్రీడా కారులు, యువత స్థానిక ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ ప్రతిరోజూ ర న్నింగ్ చేయడం వల్ల శరీరాని కి ఎన్నో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు చేకూరు తా యని పేర్కొన్నారు. నేటి ఆధునిక కాలంలో ఆరోగ్యకర మైన జీవనం సాగించడం కోసం ప్రతి ఒక్కరూ వ్యాయమాలను తమ నిత్య జీవి తంలో ఒక భాగంగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. నిరంత రం శారీరక శ్రమ చేయడం ద్వారా మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం లభిస్తుందని, దీనివల్ల యువత సులభంగా చెడు అలవాట్లకు దూరంగా ఉండవచ్చని సూచించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ తమ మానసిక, శారీ రక ఆరోగ్య రక్షణ కోసం ప్రత్యే కంగా పాటుపడాలని కోరారు. ఇదే సమయంలో జిల్లాలోమా దకద్రవ్యాల నిర్మూలనకు పోలీస్ శాఖ తరపున తాము ప్ర త్యేక చర్యలు తీసు కుంటున్నట్లు స్పష్టం చేశారు. యువత తప్పుడు మార్గాల్లో వెళ్లకుండా క్రీడలు, శారీరక శ్రమ వైపు అడుగులు వేయాలని ఆకాంక్షించారు. ఈ 5కె రన్ పురుషుల కేటగిరీ లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో వ రుసగా మడావి భీమ్ రావ్, కె.ప్రణయ్, దక్ష్ ,మహిళల కేటగిరీ లోప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో పూజ, గం గోత్రి, వైశాలి విజేతలుగా నిలిచారు. వారికి ప్రథమ రూ.50 00, ద్వితీయ రూ.3000, తృతీయ రూ.2000 నగదు బ హుమతులు, తరువాతి విజే తలకు కన్సోలేషన్ బహుమ తులతో పాటు మెడల్స్ లను ఎస్పీ, డిఎఫ్ఓ అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, డి వైఎస్ఓ శ్రీనివాస్, ఎఫ్డీఓ అరవింద్, ఎఫ్ ఆర్ ఓ లు రాథోడ్ అవినాష్, శీలానంద్, శ్రీనివా స్, అనిత, అటవీ, పోలీస్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, క్రీడాకారులు, యువత, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## అతివేగం అజాగ్రత్తగా నడుపుతూ బైక్ అదుపు తప్పి గుంతలు పడి తీవ్ర రక్తస్రావంతో తలకు బలమైన గాయాలతో

**సిర్పూర్ (టి)) ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సిడం గజానంద్‌కొడుకు మృతి పై ఎలాంటి అనుమానాలు లేవు కుటుంబ సభ్యులు సిడం శంకర్:**
**కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం సిర్పూర్ (టి) ఎస్.ఐ**
డి. సాగర్:

**జూన్ 7, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండల కేంద్రంలోని జక్కాపూర్ గ్రామంలో బైక్ అదుపు తప్పి గుంతలు పడి తీవ్ర రక్తస్రావంతో తల కు బలమైన గాయంతో సిర్పూర్ (టి) ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సీడం గజా నంద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న సిర్పూర్(టి) ఎస్.ఐ, డి.సాగర్, కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు, తండ్రి సీడం శంకర్ చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చంద్రపూర్ జిల్లా, రాజురా నియోజకవర్గం వీర్గావ్ గ్రామానికి చెందిన సిడం గజానంద్ 33 సం" వృత్తి డ్రైవర్, 06బి06బి2026 తేదీ రోజున సాయంత్రం నాలుగు గంటల ప్రాంతం లో జొన్న పిండి, పప్పులు తీసుకొని సిర్పూర్ (టి)లో ఉన్న వరసకు కొడుకు అయిన మడావి రమేష్ తండ్రి రామ్ సేవ క్ కు ఇచ్చి వస్తానని వీర్గావ్ తన ఇంటి నుండి తన ద్విచక్ర వా హనం బజాజ్ పల్సర్ 150 నెంబర్: ఎంహెచ్ 34, ఏటి 5587 పై బయలుదేరి తిరిగి అదే రోజు రాత్రి 10 గంటల ప్రాంతంలో తన స్వగ్రామం వీర్గాంకు వెళ్తుండగా తన ద్విచక్ర వాహనాన్ని అతి వేగంగా,జాగ్రత్తగా నడప డంతో సిర్పూర్ (టి) మండలం లోని హుడ్కుల్లి నుండివెళ్లే బీటీరోడ్ మధ్య లో కురిసింగ మారుతి యొక్క చేను వద్ద గల బీటీరోడ్డు వద్దఉన్న గుంత లో బైక్ అదుపుతప్పి క్రింద పడడంతో తలకు బలమై న గాయాలతో తీవ్ర రక్త స్రావం అయి స్పృహ కోల్పోయి పడిఉన్న సిడం గజానంద్ ను జక్కాపూర్ గ్రామానికి చెందిన రామ్ టైంకి గౌతమ్ అనే వ్యక్తి అంబులెన్స్ ద్వారా సిర్పూర్ (టి) ప్రభుత్వ ఆసుపత్రికి తరలించా రు. కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా కుటుంబ సభ్యులు ఆసుపత్రికి చేరుకునే లోపే సీడం గజానంద్ మృతి చెందారు. కొడుకు మృత దేహాన్ని చూసి ధృవీ కరించిన కుటుంబ సభ్యులు తన కొడుకు మృతి పై ఎలాంటి అనుమానం లేదని, పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న సిర్పూర్ (టి) సబ్ ఇన్స్పెక్టర్ డి. సాగర్.

# సింగరేణి సంస్థలో సుదీర్ఘ కాలం పనిచేసి తమ చమటను ధార పోసి సంస్థ అన్ని రకాల అబివృద్ధికి పాటుపడి నేడు వృద్దాప్యంలో చాలీ చాలని పెన్షన్ తో దుర్భర జీవిత పోరాటం చేస్తున్న బొగ్గు పెన్షన్ దారుల వివరాలు,వారి ఆవేదన "ప్రజా జ్యోతి " ల్" ప్రత్యేక కథనం ....

## సింగరేణి పెన్షన్.. ఆసరా కంటే అధ్వానం రూ.300 నుంచి రూ.500 వరకే పెన్షన్‌తో దుర్భర జీవితం

## ఆసరా రూ.2,016.. బొగ్గు పెన్షన్ రూ.1,000 మాత్రమే ఆసరా కూడా దక్కక మాజీ కార్మిక కుటుంబాల ఆవేదన

## 84,808 మంది పెన్షనర్లలో 33,559 మందికి రూ.2 వేలలోపే భృతి




**మంచిర్యాల, జూన్ 7 (ప్రజా జ్యోతి):**దేశ పారిశ్రామిక అభివృద్ధికి వెన్నెముకగా నిలిచిన బొగ్గు ఉత్పత్తిలో కీలక పాత్ర పోషించిన సింగరేణి కార్మికులు పదవీ విరమణ అనంతరం దయనీయ పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. మూడు, నాలుగు దశాబ్దాల పాటు భూగర్భ గనుల్లో ప్రాణాలను పణంగా పెట్టి పనిచేసిన కార్మికులకు ప్రస్తుతం అందుతున్న పెన్షన్ తెలంగాణ ప్రభుత్వం వృద్ధులకు అందిస్తున్న ఆసరా పెన్షన్ కంటే తక్కువగా ఉండటం చర్చనీయాంశంగా మారింది. తెలంగాణ ప్రభుత్వం అర్హులైన వృద్ధులకు నెలకు రూ.2,016 ఆసరా పెన్షన్ అందిస్తుండగా, సింగరేణి మాజీ కార్మికులకు కోల్ మైన్స్ పెన్షన్ స్కీమ్ (సీఎంపీఎస్) కింద ఇటీవల వరకు కేవలం రూ.300 నుంచి రూ.500 మాత్రమే అందేది. కార్మిక సంఘాలు, విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘాలు, పెన్షనర్ల సంఘాలు దీర్ఘకాలంగా చేపట్టిన పోరాటాల ఫలితంగా ఇటీవల కనీస పెన్షన్‌ను రూ.1,000కు పెంచుతూ కేంద్ర ప్రభుత్వం గెజిట్ జారీ చేసింది. అయినప్పటికీ అది కూడా ప్రస్తుత జీవన వ్యయాలకు ఏమాత్రం సరిపోని మొత్తమని పెన్షనర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### కోల్ మైన్స్ పెన్షన్ చరిత్ర ఇదే.....

1971లో అమల్లోకి వచ్చిన కోల్ మైన్స్ ఫ్యామిలీ పెన్షన్ స్కీమ్-1971 ప్రకారం కనీస పెన్షన్ రూ.350గా నిర్ణయించారు. అనంతరం అమల్లోకి వచ్చిన కోల్ మైన్స్ పెన్షన్ స్కీమ్-1998 కింద కూడా వేలాది మంది మాజీ కార్మికులకు స్వల్ప మొత్తాలే అందాయి. దాదాపు మూడు దశాబ్దాలుగా రూ.300, రూ.350, రూ.500 పెన్షన్లతోనే వేలాది కుటుంబాలు జీవనం సాగించాయి. కనీస పెన్షన్ పెంపు కోసం కార్మిక సంఘాలు, విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘాలు, పెన్షనర్ల సంఘాలు అనేక ఉద్యమాలు, ధర్నాలు, నిరసనలు నిర్వహించాయి. వారి పోరాట ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం ఇటీవల కనీస పెన్షన్‌ను రూ.1,000కు పెంచుతూ గెజిట్ విడుదల చేసింది.

### గణాంకాలు చెబుతున్న దారుణ వాస్తవం....

సింగరేణి సంస్థకు చెందిన మొత్తం 84,808 మంది పెన్షనర్లు ప్రస్తుతం సీఎంపీఎఫ్ పరిధిలో ఉన్నారు. వారిలో 19,128 మంది నెలకు రూ.1,000 కంటే తక్కువ పెన్షన్ పొందుతున్నారు. 14,431 మంది రూ.1,001 నుంచి రూ.2,000 మధ్య పెన్షన్ పొందుతున్నారు. అంటే మొత్తం 33,559 మంది పెన్షనర్లు నెలకు రూ.2,000 లోపే జీవనం సాగిస్తున్నారు. 8,041 మంది రూ.2,001 నుంచి రూ.3,000 మధ్య పెన్షన్ పొందుతున్నారు. మొత్తంగా 41,600 మందికి పైగా పెన్షనర్లు నెలకు రూ.3,000 లోపే భృతితో జీవనం కొనసాగిస్తున్నారు. గోదావరిఖని సీఎంపీఎఫ్ కార్యాలయ పరిధిలో 67,044 మంది, కొత్తగూడెం కార్యాలయ పరిధిలో 17,764 మంది పెన్షనర్లు ఉన్నారు. గోదావరిఖని పరిధిలోనే 15,662 మంది రూ.1,000 లోపు పెన్షన్ పొందుతున్నట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

### 9వ వేజ్‌బోర్డ్ తరువాత వారికి కొంత ఊరట.....

9వ వేజ్‌బోర్డ్ అమలు తరువాత ఉద్యోగ విరమణ పొందిన కొందరు కార్మికులకు రూ.2 వేల నుంచి రూ.10 వేల వరకు పెన్షన్ అందుతోంది. అయితే 9వ వేజ్‌బోర్డ్‌కు ముందు పదవీ విరమణ పొందిన వేలాది మంది మాజీ ఉద్యోగులు ఇప్పటికీ చాలీచాలని పెన్షన్‌తోనే జీవనం సాగిస్తున్నారు. దీంతో ఒకే సంస్థలో పనిచేసిన ఉద్యోగుల మధ్య తీవ్ర అసమానతలు నెలకొన్నాయని పెన్షనర్లు వాపోతున్నారు.

### లాభాలు తీసుకున్నా.. భరోసా ఇవ్వలేదా.....?

సింగరేణి గనుల్లో దిగిపోయి తమ రక్తాన్ని చెమటగా మార్చి పనిచేసిన కార్మికులు సంస్థకు కోట్లాది రూపాయల లాభాలు సమకూర్చారు. మిలియన్ల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసి దేశ ఆర్థికాభివృద్ధికి తోడ్పడ్డారు. కానీ ఉద్యోగ విరమణ అనంతరం వారి జీవితాలను ఆదుకోవాల్సిన పెన్షన్ వ్యవస్థ మాత్రం కనీస భరోసా కూడా ఇవ్వలేకపోతోందని మాజీ కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మందులకు కూడా సరిపోవడం లేదు. ప్రస్తుతం నిత్యావసర వస్తువుల ధరలు, వైద్య ఖర్చులు, మందుల ధరలు అమాంతం పెరిగిపోయాయి. ఇతర ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేసిన ఉద్యోగులకు పదివేల నుంచి యాభై వేల రూపాయల వరకు పెన్షన్ లభిస్తుండగా, సింగరేణి పాత పెన్షనర్లలో చాలామందికి ప్రస్తుతం కనీసంగా రూ.1,000 మాత్రమే లభిస్తోంది. ఈ మొత్తం వృద్ధాప్యంలో వచ్చే జబ్బులకు అవసరమైన మందుల ఖర్చులకు కూడా సరిపోవడం లేదని బాధితులు చెబుతున్నారు.

### " ఆసరా" కంటే బొగ్గు పెన్షన్ అధ్వానం.......

తెలంగాణ ప్రభుత్వం ప్రస్తుతం అర్హులైన వృద్ధులకు నెలకు రూ.2,016 ఆసరా పెన్షన్ అందిస్తోంది. కానీ 30 నుంచి 40 సంవత్సరాలు గనుల్లో పనిచేసిన మాజీ సింగరేణి కార్మికుడికి ప్రస్తుతం కనీసంగా రూ.1,000 మాత్రమే అందుతోంది. అంటే సాధారణ వృద్ధుడికి లభిస్తున్న ఆసరా పెన్షన్ కంటే గనుల్లో జీవితాన్ని అంకితం చేసిన కార్మికుడికి రూ.1,016 తక్కువ పెన్షన్ అందుతోంది. దేశ అభివృద్ధికి బొగ్గు ఉత్పత్తి ద్వారా సేవలందించిన కార్మికులకు కనీస గౌరవప్రద జీవనం కల్పించాల్సిన అవసరం ఉందని కార్మిక సంఘాలు పేర్కొంటున్నాయి.

### ఆసరా కూడా దక్కని దుస్థితి..............

సింగరేణి మాజీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న మరో ప్రధాన సమస్య ఆసరా పెన్షన్‌కు అనర్హులుగా మారడం. సీఎంపీఎస్ కింద ఎంత తక్కువ మొత్తం పెన్షన్ పొందుతున్నా, వారు ఇప్పటికే పెన్షన్ లబ్ధిదారులుగా పరిగణించబడుతున్నందున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆసరా పెన్షన్ మంజూరు చేయడం లేదు. దీంతో నెలకు రూ.300, రూ.500 లేదా ప్రస్తుతం రూ.1,000 మాత్రమే పొందుతున్న వేలాది మంది మాజీ కార్మికులు ఆసరా పథకానికి కూడా దూరమవుతున్నారు. చాలీచాలని బొగ్గు పెన్షన్‌తో జీవిస్తూ, ఆసరా పెన్షన్ హక్కును కూడా కోల్పోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ముఖ్యమంత్రి మానవతా దృక్పథంతో ఆలోచించాలి......

బొగ్గు గనుల్లో జీవితాంతం శ్రమించిన మాజీ కార్మికుల పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోవాలని పెన్షనర్లు కోరుతున్నారు. అర్హత గల సింగరేణి మాజీ విశ్రాంత ఉద్యోగులకు ఆసరా పెన్షన్ వర్తింపజేయడం లేదా ప్రత్యేక ఆర్థిక సహాయ పథకాన్ని అమలు చేయడం ద్వారా వేలాది కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించవచ్చని అభిప్రాయపడుతున్నారు. లి ఎన్నికల హామీలు ఏమయ్యాయి...? కోల్‌బెల్ట్ ప్రాంతంలోని పలువురు ఎమ్మెల్యేలు ఎన్నికల సమయంలో సింగరేణి పెన్షనర్ల సమస్యలను పరిష్కరిస్తామని, ఆసరా పెన్షన్ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీలు ఇచ్చినట్లు పెన్షనర్లు గుర్తు చేస్తున్నారు. ప్రస్తుతం కూడా ప్రజాప్రతినిధులను కలిసినప్పుడు సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని చెబుతున్నప్పటికీ, ఆ హామీలు ఆచరణలోకి రావడం లేదని వారు వాపోతున్నారు. లి "ఎట్లా బతికేది?"..."1994 నుంచి రూ.300 పెన్షన్‌తో జీవిస్తున్నాం. ఇప్పుడు రూ.1,000 పెంచామని చెబుతున్నారు. కానీ నిత్యావసరాల ధరలు, వైద్య ఖర్చులు, మందుల ధరలు అమాంతం పెరిగిపోయాయి. ఆసరా పెన్షన్ కూడా రావడం లేదు. ఈ పరిస్థితుల్లో మేము ఎట్లా బతకాలి?" అని పలువురు పెన్షనర్లు ప్రశ్నిస్తున్నారు.

### గెజిట్ ప్రకారం పెన్షన్ అమలు.....

కోల్ మైన్స్ పెన్షన్ స్కీమ్ గెజిట్ ప్రకారం రూ.300 నుంచి రూ.500 పెన్షన్ పొందుతున్న వారికి కనీసంగా రూ.1,000 పెన్షన్ అందేలా చర్యలు తీసుకున్నామని అధికారులు చెబుతున్నారు. కోల్ ఇండియాలో అమలవుతున్న విధానాలే సింగరేణిలోనూ అమలవుతాయని, ఏ వేజ్‌బోర్డ్ సమయంలో ఉద్యోగ విరమణ పొందారో దానికి అనుగుణంగానే పెన్షన్ నిర్ణయించబడుతుందని స్పష్టం చేస్తున్నారు. అయితే కార్మిక సంఘాలు, పెన్షనర్ల సంఘాలు మాత్రం గనుల్లో జీవితాన్ని అంకితం చేసిన కార్మికులకు కనీసం తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ఆసరా పెన్షన్‌కు సమానమైన భద్రత కల్పించాలని, బొగ్గు పెన్షన్‌ను గణనీయంగా పెంచాలని డిమాండ్ చేస్తున్నాయి. బొగ్గు గనుల్లో దేశాభివృద్ధి కోసం శ్రమించిన కార్మికులకు గౌరవప్రదమైన వృద్ధాప్య జీవితం కల్పించడం ప్రభుత్వాల సామాజిక బాధ్యత అని అభిప్రాయం వ్యక్తం చేశారు .

# గ్రామ సభలను పకడ్బందీగా నిర్వహించాలి

**ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి మంద మకరందు**



**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 7, (ప్రజా జ్యోతి)**ఐప్రజా పాలన ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామ సభలను పకడ్బందీగా, పారద ర్శకంగా నిర్వహించాలని సమ గ్ర గిరిజన అభివృద్ధి సంస్థ (ఐ టిడిఏ), ఉట్నూర్ ప్రాజెక్ట్ అధి కారి మంద మకరందు అన్నారు. శనివారం ఉట్నూర్ మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన గ్రామసభల నిర్వహణ విధానం, అనుసరించాల్సిన మార్గదర్శకాలు, చేపట్టాల్సిన చర్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిబ్బందికి సమగ్రంగా వివరించారు. ఈసందర్భంగా ప్రాజెక్ట్ అధికారి గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులతో పరిచ యం చేసుకొని, గ్రామసభలను ప్రజల భాగస్వామ్యంతో సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచిం చారు. గ్రామస్థుల సమస్యలు, అవసరాలు, అభివృద్ధి కార్యక్ర మాలపై చర్చించి తీసుకునే నిర్ణయాలను పారదర్శకంగా నమోదు చేయాలని తెలిపారు.గ్రామసభలో తీసుకున్న తీర్మానాలు, నిర్ణయాలను తప్పని సరిగా నిర్ణయ్ యాప్‌తో పాటు సంబంధిత ప్రభుత్వ పోర్ట ల్‌లలో సకాలంలో అప్లోడ్ చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామ సభల ద్వారా ప్రజల అభిప్రాయాలు, సూచనలు ప్రభుత్వానికి చేరడంతో పాటు స్థానిక సమస్యల పరి ష్కారానికి సమర్థవంతమైన వేదికగా అవి పనిచేస్తాయని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కా రంలో గ్రామసభలు కీలక పాత్ర పోషిస్తాయని, ప్రజల భాగస్వా మ్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమా లు మరింత విజయ వంతమవుతాయని ఆయన అన్నారు. గ్రామ స్థాయిలో ప్రజా పాలనను బలో పేతం చేయడంలో గ్రామసభలు అత్యంత ముఖ్య మైనవని, ప్రతి గ్రామ పంచాయతీలో వాటి నిర్వహణను విజయవంతం చేయాలని తెలిపారు ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, గ్రామపంచాయతీ ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సమాజంలో పోలీసు కీర్తి ప్రతిష్టలు మరింత పెరిగేలా విధుల నిర్వహణ జరగాలి

**మండలంలో ఆసాంఘిక కార్యకలాపాలను అరికట్టాలి సరిహద్దుల్లో అక్రమ రవాణా జరగకుండా పర్యవేక్షించాలి**

**బీట్ వ్యవస్థను పటిష్టంగా అమలు చేయాలి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**సిబ్బంది విధుల పట్ల జవాబు దారితనం, క్రమశిక్షణ, సమయపాలన పాటించాలి**

**గంజాయి, నాటుసారా, దేశి దారూలు లేని మండల నిర్మాణానికి కృషి చేయాలి**

**వార్షిక తనిఖీలలో భాగంగా భీంపూర్ పోలీస్ స్టేషన్ పరిశీలన**





**ఆదిలాబాద్ బ్యూరో, జూన్ 7 (ప్రజా జ్యోతి)**ప్రజలలో పోలీసు పట్ల ఉన్న నమ్మకం మరింత పెరిగేలా విధుల నిర్వహణ చేపట్టాలని, బాధితుల పట్ల, వారి సమ స్యల పట్ల బాధ్యతగా వ్యవ హరిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహా జన్ ఐపీ ఎస్ తెలిపారు. మహారాష్ట్రతో సరిహద్దుతో ఉన్నందున ఆసాంఘిక కార్యకలాపాలు అక్రమరవాణా జరగకుండా మండలా న్ని ప్రశాంతంగా ఉండేవిధంగా పర్యవేక్షించాలని సూచించారు. వార్షిక తనిఖీలలో భాగంగా ఆదివారం భీంపూర్ పోలీస్ స్టేషన్‌ను పరిశీలించిన జిల్లా ఎస్పీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. మొదటగా సిబ్బందిచే ఏర్పాటు చేసిన గౌరవ వందనాన్ని స్వీకరిం చి, ఎస్ఐ పీర్ సింగ్ ఆధ్వర్యంలోని సిబ్బందిని పరేడ్ నిర్వహించి, పరేడ్ ప్రా ముఖ్యతను తెలియజేశారు. పోలీస్ స్టేషన్ ప్రాంగణాన్ని ప రిశీలించి పరిశుభ్రతపై దృష్టి సారించాలని, ప్రాంగణంలో ఒక మొక్కను నాటి పచ్చదనం ప్రాముఖ్యతను తెలియ జేశారు. సాయంత్రం సమయాలలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వ హిస్తూ ప్రమాదాల నివారణకు కృషి చేయాలని తెలిపారు. మండలంలో మాదక ద్రవ్యా లకు గంజాయి, దేశిదారు, లాంటి వాటికి దూరంగా ఉండే విధంగా ప్రజలను చైతన్య పరచాలని తెలిపారు. సిబ్బందిని విడుదల పట్ల నిర్లక్ష్యం వహించవద్దని విధులలో జవాబుదారీతనం, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. మండలంలో ఎలాంటి ఆసాంఘిక కార్యకలాపాలు అక్రమ రవాణా జరగకుండా నిరంతరం పర్యవేక్షిస్తుండాలని తెలిపారు. బీటు వ్యవస్థను పటిష్టం గా అమలు చేస్తూ నేరాల నియంత్రణకు కృషి చేయాలని తెలిపారు. నేరస్తులను పట్టు కోవడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిర్వహించ బడుతున్న అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా ఉపయోగించుకోవాలని సూచించారు. ముఖ్యంగా వీపిఓ విధానాన్ని అమలు చేసి సమాచార వ్యవస్థను పటిష్టం చేసు కోవాలని, గ్రామ గ్రామాన సమాచారం అందించే విధంగా వ్యవస్థను ఏర్పాటు చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి ఎప్పటి కప్పుడు నవీకరిస్తూ ఎలాంటి పెండెన్సీ లేకుండా చూడాలని తెలిపారు. నేరస్తుల పట్టా కఠినంగా వ్యవహరిస్తూ ఉండాలని, నేరం చేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. కోర్టులలో శిక్షలు పడే విధంగా చార్జి షీ టును దాఖలు చేయాలనిసూ చించారు. పోలీస్ స్టేషన్ కి వచ్చే బాధితుల పట్ల బాధ్యత యుతంగా వ్యవహరించాలని వారి సమస్యలను త్వరితగ తిగిన పరిష్కరించి న్యాయం చేసిన సందర్భం లో పోలీసుల పట్ల గౌరవం, నమ్మకం మరింత పెరుగుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో అదిలా బాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, జైనథ్ సిఐ జి శ్రావణ్, భీంపూర్ ఎస్ఐ బి పీర్ సింగ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం

**రిజిస్టర్ నంబర్:74/ 2026 గల తెలంగాణ ఉద్యమకారుల వేదిక ఆధ్వర్యంలో**

**ఈ నెల 18వ తేదీన హైదరాబాద్ లోని ఇందిరా పార్కు వద్ద ఉదయం 9 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నిర్వహించే**

**మహా ధర్నాలో ఉద్యమ కారులు పాల్గొని విజయవంతం చేయాలి:బి**

**ఉద్యమకారుల వేదిక రాష్ట్ర చైర్మన్ నరాల సత్యనారాయణ,రాష్ట్ర వైస్ చైర్మన్ తోడేటి శంకర్ గౌడ్:**








**జూన్ 7, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర చైర్మన్ నరాల సత్యనారాయణ, వైస్ చైర్మన్ తోడేటి శంకర్ గౌడ్ చరవాణి పై తెలిపిన వివరాల ప్రకారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ ఉద్యమకారులకు హృదయ పూర్వక ఆహ్వానం తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కావాలని పట్టుదలతో సర్వం కోల్పోయి అవమానాలు భరిస్తూ తెలంగాణ రాష్ట్ర సాధనే ముఖ్య ధ్యేయంగా కేసుల పాలై సర్వం కోల్పోయిన తెలంగాణ ఉద్యమకారు ల న్యాయమైన డిమాండ్ లను సాధించుకునేందుకు ఈనెల 18వ తేదీ రోజున ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద తలపెట్టే మహాధర్నకు తెలంగాణలోని ఉద్యమ కారులందరూ అధిక సంఖ్యలో హాజరై మహా ధర్నాను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారుల వేదిక రాష్ట్ర చైర్మన్ నరాల సత్యనారాయణ, వైస్ ఛైర్మన్ తోడేటి శంకర్ గౌడ్ ఉద్యమకారుల కు పిలుపు నిచ్చారు.అనంతరం ఉద్యమకారుల వేదిక రాష్ట్ర చైర్మన్ నరాల సత్యనారాయణ, వైస్ ఛైర్మెన్ తోడేటి శంకర్ గౌడ్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యమకారుల ఆత్మగౌరవం కోసం జరుగుతున్న ఈ మహా ధర్నాలో ఉద్యమకారులు పాల్గొన్నారు సూచించారు ఈధర్నాలో ఉద్యమకారుల డిమాండ్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి ఉద్యమకారుల సంక్షేమం కోసం నియమించిన కమిటీ ద్వారా తెలంగాణ తొలి దశ 1969, మలిదశ 2021 నుండి 2014 వరకు ఎఫ్ఐఆర్, బైండోవర్ కేసులైన ఉద్యమకారుల నివేదికలను జిల్లా కలెక్టర్ల నుండి జిల్లా ఎస్పీ ల నుండి తెప్పించుకొని కాలయా పన చేయకుండా ఉద్యమ కారులకు గుర్తింపు కార్డు, 25 లక్షల పెన్షన్, ఇంటి స్థలం, ఇంటి నిర్మాణానికి 10 లక్షలు,రైల్వే, బస్సు పాస్, ఉద్యమకారుల కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగం,హెల్త్ కార్డ్, లను వెంటనే మంజూరు చేయాలని కోరారు. అదే. విధంగా ఈ క్రింది డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని కోరారు.

1) ఉద్యమకారులకు గుర్తింపు కార్డు మంజూరు చేయాలి.
2) పెన్షన్ సదుపాయాన్ని వెంటనే అమలు చేయాలి.
3) ఉద్యమకారుల కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలి.
4) ఉద్యమకారుల సంక్షేమానికి ప్రత్యేక సంస్థ ఏర్పాటు చేయాలి.
5) ఉద్యమ చరిత్రను పాఠ్యాంశంలో చేర్చాలి.

అని తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర చైర్మన్ నరాల సత్యనారాయణ, వైస్ ఛైర్మన్ తోడేటి శంకర్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని చీఫ్ మినిస్టర్ రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు.